**ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(ఏపీ సిఆర్డీఏ)**

**కమిషనర్ వారి కార్యాలయము, లెనిన్ సెంటర్, విజయవాడ-520002.**

**పత్రికా ప్రకటన**

**తేదీ: 29.08.2025**

## సిఆర్డిఏ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకున్న రాజధాని యువత

ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ (APCRDA) ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి & శిక్షణ శాఖ సౌజన్యంతో తుళ్లూరులోని సిఆర్డిఏ స్కిల్ హబ్ ప్రాంగణంలో జాబ్ మేళా జరిగింది. ఈ మేళాలో సెన్స్ సెమికండక్టర్ & IT సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, BSR ఇన్ఫ్రాటెక్ ఇండియా లిమిటెడ్, SBI లైఫ్ ఇన్సూరెన్స్ కో. లిమిటెడ్, భవ్య హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, సంతోష్ ఆటోమోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్, సీతారామ ఆటోమోటివ్స్, క్వెస్ కార్ప్ లిమిటెడ్ సంస్థలు పాల్గొన్నాయి. 300కి పైగా ఉద్యోగాలను భర్తీ చేసేందుకు ఈ జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. జాబ్ మేళాకు 301 మంది అభ్యర్థులు హాజరు కాగా..జాబ్ మేళాలో 105 మందికి ఉద్యోగాలు లభించాయి. ఉద్యోగాలకు ఎంపికైన పలువురు అభ్యర్థులకు ఆయా కంపెనీల HR విభాగ ప్రతినిధులతో కలసి సిఆర్డిఏ అడిషనల్ కమిషనర్ జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్ ఐఏఎస్ గారు ఆఫర్ లెటర్లు అందజేశారు.

కార్యక్రమంలో APSSDC ప్లేస్మెంట్ అధికారి అరుణ కుమారి, సిఆర్డిఏ DCDO బి. శ్రీనివాసరావు పాల్గొన్నారు. సిఆర్డిఏ సీనియర్ లైవ్‌లీహుడ్ ఆఫీసర్ శంకర్, జూనియర్ లైవ్‌లీహుడ్ స్పెషలిస్టులు క్రాంతికుమార్, నరసింహం, వెంకటేశ్వర్లు పాల్గొని జాబ్ మేళాను సమర్థవంతంగా నిర్వహించారు.

జాబ్ మేళాకు హాజరైన అభ్యర్థుల సౌకర్యార్థం ప్రత్యేక సిబ్బందిని నియమించి రిజిస్ట్రేషన్, ఇంటర్వ్యూల నిర్వహణ ప్రక్రియను సాఫీగా నిర్వహించడం జరిగింది.

**కమిషనర్ కార్యాలయం,**

**ఏపీ సిఆర్డిఏ.**

ఈనాడు
epaper.eenadu.net

# సీఆర్డీఏ జాబ్‌మేళాకు విశేష స్పందన

**తుళ్లూరు, న్యూస్‌టుడే:** సీఆర్డీఏ ఆధ్వర్యంలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి, శిక్షణ సంస్థ శుక్రవారం తుళ్లూరులో నిర్వహించిన జాబ్ మేళాకు అనూహ్య స్పందన లభించింది. మొత్తం 301 మంది అభ్యర్థులు హాజరుకాగా.. 91 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వారికి ఆయా కంపెనీల విభాగ ప్రతినిధులతో కలసి సీఆర్డీఏ అదనపు కమిషనర్ జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్ నియామక పత్రాలను అందించారు. సెమికండక్టర్, ఐ.టి సొల్యూషన్స్, బీఎస్ఆర్, ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, భవ్య హెల్త్ సర్వీసెస్, సీతారామ ఆటోమోటివ్స్, క్వెస్ కార్ప్ తదితర సంస్థలు పాల్గొన్నాయి. ప్లేస్‌మెంట్ అధికారి అరుణకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.



**అభ్యర్థికి నియామక పత్రం అందిస్తున్న సూర్యసాయి ప్రవీణ్ చంద్, అధికారులు**

Date : 30/08/2025 EditionName : ANDHRA PRADESH( AMARAVATI GUNTUR ) PageNo :